సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,1 మార్చి 2024



## బలివే పుణ్యక్షేత్రంలో బందోబస్తు చర్యలుపై సూచనలు ఇచ్చిన ఎస్పి



పెదవేగి,మేజర్‌న్యూస్ : 8 తేదీన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బలివే రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా భక్తజనం ఎక్కువగా సందర్శించే పుణ్యక్షేత్రాలలో బలివే పుణ్యక్షేత్రం ఒకటని దానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా దైవదర్శనం కలిగేలాగా క్యూలైన్లు,భక్తులు దైవదర్శనానికి ఎటువంటి అవరోధాలు కలగకుండా ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా ఎస్పీతో పాటుగా నూజివీడు డిఎస్పి లక్ష్మయ్య,నూజివీడు సీఐ రామకృష్ణ, పెదవేగి శ్రీనివాస్ కుమార్, ముసునూరు ఎస్సై వాసు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారి సన్నిధిలో విద్యానంద స్వామి



ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: రాష్ట్ర దేవాలయాల్లో ప్రముఖ దేవాలయమైన చిన్న వెంకన్న ఆలయానికి ఆదిపరాశక్తి పీఠాధిపతులు శ్రీ నిత్య విద్యానంద స్వామి గురువారం ఉదయం విచ్చేశారు. ఆయనకు ఆలయ అధికారులు పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుగా ప్రదక్షిణలు అనంతరం స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండపంలో పేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి జ్ఞాపికను ప్రసాదాలను అందించారు.

# గంజాయి నియంత్రణకు పటిష్ట చర్యలు



### – జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** గంజాయి సరఫరా, వినియోగించే వారిపై 6 నెలలు పాటు కనీస జైలుశిక్ష, ఇతర చట్టపరమైన చర్యలు ఉంటాయనే విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి అటువంటి చర్యలకు పాల్పడే వారిని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో నార్కో కో–ఆర్డినేషన్ సెంటర్(ఎన్‌సిఓఆర్ డి) జిల్లాస్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. గంజాయి నియంత్రణ డ్రగ్స్‌అక్రమరవాణా తదితర అంశాలపై సంబంధిత శాఖలు తీసుకున్న చర్యలపై జిల్లా ఎస్‌పి డి.మేరీప్రశాంతితోకలిసిజిల్లాకలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గంజాయి నియంత్రణలో నిఘా పెంచడంతోపాటు గంజాయి తీసుకోవడం వల్ల కలిగే అనర్ధాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. హైస్కూలు పాఠశాల ఉపాధ్యాయులు, పిడిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎస్‌ఇబి అధికారులను కలెక్టర్‌ఆదేశించారు. జిల్లా ఎస్‌పి డి.మేరీప్రశాంతి మాట్లాడుతూ గంజాయి రవాణా,సరఫరా,వినియోగం నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా ఎన్ఫోర్స్మెంట్ విభాగం అధనపు ఎస్ పి నక్కా సూర్యచంద్రరావు మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు లేనప్పటికీ ఇతర ప్రాంతాల నుంచి జిల్లామీదుగా రవాణా జరుగుతున్నదని దానిని అరికట్టేందుకు పూర్తిస్థాయి దాడులు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి డి.పుష్పమణి, కమిటీ సభ్యులు దేవి, దీక్షత, డా.చంద్రహాస్, డి.ధనిష్టబత్తుల, అడ్వికేట్ కె.సత్యనారాయణ, డిఇఓ ఎస్. అబ్రహాం, ఉప రవాణా కమీషనరు ఎస్.శాంతకుమారి,జిల్లా వ్యవసాయశాఖ అధికారి షేక్ అబీబ్ భాషా, జిల్లా ప్రజా రవాణాధికారి ఎన్ విఆర్ వర ప్రసాద్, ఎన్‌టిసిపి సైకలాజిస్ట్ కె.సిహెచ్ వీర్రాజు, డ్రగ్ ఇన్స్పెక్టర్ డా.జె.బాలు, తదితరులు పాల్గొన్నారు.

# సెక్టార్ అధికారుల పాత్ర అత్యంతకీలకం



### – ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ వెల్లడి

**భీమవరం,మేజర్‌న్యూస్ :** కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో భీమవరం, ఉండి నియోజకవర్గాల సెక్టార్ అధికారులకు గురువారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమత్ కుమార్ మాట్లాడుతూ ప్రీ పోల్ ఏర్పట్లన్నిటినీ నోటిఫికేషన్ రాక ముందే పూర్తి చేయాలనీ తెలిపారు. నోటికేషన్ విడుదల అయిన నుండి ఈవిఎం లను స్ట్రాంగ్ రూమ్‌కి తెచ్చే వరకూ సెక్టార్ అధికారులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. సెక్టార్ అధికారులతో పాటు పోలీస్ శాఖ నుండి కూడా సెక్టార్ అధికారులు ఉంటారని, వీరిద్దరి మధ్య సమన్వయంతో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని అన్నారు. ప్రతి సెక్టార్ అధికారికి 10 నుండి 12 పోలింగ్ స్టేషన్ల పరిధి ఉంటుందని, వారి పరిదిలోనున్న పోలింగ్ స్టేషన్లను పోలీస్ అధికారులతో కలసి ముందే తనిఖీలు చేసుకోవాలని తెలిపారు.

– పోలింగ్ స్టేషన్లను సిద్ధం చేయాలి –సెక్టార్ అధికారులు పోలింగ్ స్టేషన్లను సందర్శించి కనీస అవసరాలను పరిశీలించాలన్నారు. రాంప్‌లు, ఫర్నిచర్,టాయిలెట్స్, తాగు నీటి ఏర్పాట్లు చేయాలన్నారు. బూత్ నెంబర్లను వేయాలని, బి.ఎల్.ఓ పేరు, ఫోన్ నెంబర్లను పోలింగ్ స్టేషన్ వద్ద రాయాలని తెలిపారు.

– రూట్ మ్యాప్‌లను తయారు చేసుకోవాలి –జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి

సెక్టార్ అధికారులు పోలీస్ అధికారులతో కలసి పోలింగ్ స్టేషన్లకు సంబంధించి, ఏ రూట్ ఎలా ఉంది,ఏది తక్కువ దూరం వస్తుంది,ఎంత సమయం పడుతుంది తదితర అంశాలతో రూట్ మ్యాప్ లను తయారు చేసుకొని ఇవ్వాలని తెలిపారు

.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి కెసిహెచ్. అప్పారావు, ఎలక్షన్ సూపరింటెండెంట్ సిహెచ్.దుర్గా ప్రసాద్,డిప్యూటీ తహశీల్దార్ యం.సన్యాసి రావు, భీమవరం,ఉండి నియోజక వర్గాల సెక్టారు ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిష్ ఆంధ్రా మొబైల్ వ్యాన్లు పంపిణీ



**కైకలూరు,మేజర్‌న్యూస్ :** తన మీద తనకు నమ్మకం పొందేలా తనలో ధైర్యాన్ని నింపుతూ తన కాళ్ళ మీద తాను నిలబడి తన స్వయం ఉపాధిని మరింత మెరుగు పరిచే విధంగా నూతన ఫిష్ ఆంధ్ర మొబైల్ వ్యాన్ ను అందించటం చాలా సంతోషంగా ఉందని కైకలూరు శాసన సభ్యులుదూలంనాగేశ్వరరావు పేర్కొన్నారు .కైకలూరులోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఫిష్ ఆంధ్రా హబ్ ద్వారా 13.00 లక్షల విలువ గల నూతన ఫిష్ ఆంధ్ర మొబైల్ వ్యాన్ ను అందించే కార్యక్రమంలో పాల్గొని. రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి కాళ్లపాలెం చెందిన మధుకృష్ణకు నమూనా తాళమును అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడివి వెంకట కృష్ణ మోహన్, జడ్పీటీసీ కురేళ్ళ బేబీ, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, కాళ్లపాలెం ఎంపీటీసీ పేటేటి రామకృష్ణ ,గంగుల వేణు, చావలిపాడు శ్రీను, ఫిషరీస్ ఏడి, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లాకు చెందిన ఎన్నికల సామాగ్రి భద్రపరిచే గోదాంను ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సాధారణ తనిఖీచేసే ప్రక్రియలో బాగంగా సందర్శించడం జరిగింది. గురువారం స్థానిక కలెక్టరేట్ వద్ద నున్న ఈవిఎం యంత్రాలు, వివిప్యాట్ భద్రపరిచే గోదాంను సందర్శించి గోదాముకు వేసిన సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈవిఎంల రక్షణ,భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సంతకం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఎప్పటి కప్పుడు ఈవిఎం,వివిప్యాట్ గోదాంను క్షుణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పుష్పమణి, కలెక్టరేట్ పరిపాలనాధికారి కె.కాశీవిశ్వేశ్వరరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి - జనసేన సభను చూసి నిరాశలో జగన్ : చింతమనేని



**పెదవేగి,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లిందనీ, లక్షలాదిగా తరలి వచ్చిన టిడిపి –జనసేన కార్యకర్తల ఉత్సాహం చూసి వైసిపి అగ్ర నాయకుడు నుంచి కార్యకర్తలు సైతం నిరాశలో కుంగి పోయారని రాష్ట్ర ప్రభుత్వ మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. వైసిపి దొంగలకు వ్యతిరేకంగా టిడిపి –జనసేన పోరాడుతున్నాయనీ, రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకమని,టీడీపీ జనసేన చేతులు కలిపింది మా వ్యక్తిగత ప్రయోజనాల కోసం,అధికారం కోసం కాదనీ,5 కోట్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం చేతులు కలిపారని చింతమనేని తెలిపారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజలు పెట్టుకున్న కూటమి ఇదనీ,రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు చేతులు కలపాలనీ, ప్రజల ప్రయోజనాల కోసం చంద్రబాబు సూపర్ 6ని ప్రవేశపెట్టారని చింతమనేని అన్నారు.

# ఇద్దరు వైసిపి కార్పోరేటర్లు,ముగ్గురు మాజీలు టిడిపిలో చేరిక

### – జగన్,ఆళ్లనాని నియంతలు : బడేటి చంటి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో సైకో సీఎం జగన్ అధర్మ పాలనలో ఇమడలేక, కనీస గౌరవ మర్యాదలు దక్కక ఎంతోమంది వైసిపికి గుడ్ బై చెప్పి టిడిపిలో చేరుతున్నారన్నారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి –జనసేన ఉమ్మడి అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య(చంటి) ఉన్నారు. ఏలూరు కార్పొరేషన్ 12వ డివిజన్ కార్పొరేటర్ కర్రి శ్రీనివాస్, 30వ డివిజన్ కార్పొరేటర్ పప్పు ఉమామహేశ్వరరావుతో పాటూ మాజీ కార్పొరేటర్లు కౌలూరి చంద్రశేఖర్, మాగంటి హేమ సుందర్, పిలగల ప్రకాష్ అధికార వైసిపికి రాజీనామాచేసి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈసందర్భంగా ఏలూరు పవర్‌పేటలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఏలూరు అసెంబ్లీ అభ్యర్థి బడేటి చంటి మాట్లాడుతూ జగన్ పెద్ద నియంతైతే, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళనాని చిన్న నియంతగా వ్యవహరిస్తూ అందరినీ పట్టించుకోవడం మానివేసేరని విమర్శించారు. వైసిపిలో ఆత్మాభిమానం దెబ్బతినడంతో చాలామంది టిడిపి వైపు చూస్తున్నారని, దానిలో భాగంగానే ఇద్దరు కార్పొరేటర్లు, ముగ్గురు మాజీ కార్పొరేటర్లు టిడిపిలో చేరారని చెప్పారు. త్వరలో మరో 18 మంది కార్పొరేటర్లు టిడిపిలోకి రానున్నారని, దాంతో ఏలూరు నియోజకవర్గంలో వైసిపి పూర్తిగా ఖాళీ అవుతుందని పేర్కొన్నారు. కార్పొరేటర్లు కర్రి శ్రీనివాస్, పప్పు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వైసిపిలో స్థానిక ప్రజాప్రతినిధులకు కనీస గౌరవం కరువైందన్నారు. ఏ యంత్రాగానికి స్వేచ్ఛలేకుండా పోయిందని, చివరకు శాంతిభద్రతలు దారుణంగా తయారయ్యాయన్నారు. సమావేశంలో ఏలూరు నగర టిడిపి అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్ పాల్గొన్నారు.

## జండా సభను అడ్డుకునే ప్రయత్నం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

### జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం తెలుగు జన విజయకేతనం సభను అడ్డుకునేందుకు ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజలంతా ఒక్కటై సభను విజయవంతం చేశారని తాడేపల్లిగూడెం నియోజవర్గ జనసేన ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలోని ఆయన నివాసం వద్ద గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో చిన్న మధ్య తరగతి పేద అన్ని వర్గాల వారు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, అధికారం అందించిన పాపానికి ఐదేళ్లు పంటికింద బాధలు దిగమింగుకొని ప్రజలు కూర్చున్నారన్నారు. జనసేన టిడిపి ప్రభుత్వం కోసం ఆశగా ఎదురు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వైబోయినరఘు,పుల్లాబాబి,పైబోయిన వెంకటరామయ్య పలువురు వీర మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివాలయంలో పునః ప్రతిష్ట కార్యక్రమాలు





**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్:** శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దివ్య క్షేత్ర ప్రాంగణంలో ఏకశిలా ధ్వధిస్తంభ ప్రతిష్ట ,నయనార్ల విగ్రహ ప్రతిష్ట, దీపస్తంభ ప్రతిష్ట, కార్యక్రమాలు బ్రహ్మశ్రీ వెలవలపల్లి బాలసుబ్రమణ్యశాస్త్రి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అఖండ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం భక్తులు సహకారంతో జరిపించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ రాజు ఆలయ అన్నదాన కమిటీ సభ్యులు. పసుమర్తి రాము పర్వతనేని మురళి మాట్లాడుతూ. ఎక్కడ లేని విధంగా ఇక్కడ శివ భక్తులకు కొలువబడే నయునార్ల విగ్ర ప్రతిష్ట కార్యక్రమం చేయడం గ్రామస్తుల అదృష్టమనిపేర్కొన్నారు.

వాటితోపాటు ధ్వజస్తంభ పునః ప్రతిష్ట చేయుటకు గత రెండు రోజులుగా ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించి మూడోరోజుప్రతిష్టకార్యక్రమం చేపట్టాలని అన్నారు. అనంతరం అక్కడ అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో సుమారు 15 వేల మందికి పైగా పాల్గొన్నట్లు తెలిపారు. ఇంత పెద్ద కార్యక్రమం శివ భక్తులు సహాయ సహకారాలతోని నిర్వహించామని వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు సామంతపూడి బాల సూర్యనారాయణ(సూరిబాబు) రాజు,కమ్మిల సురేష్ రాజు, దేవరపల్లి సీతారామయ్య,కన్నం సర్వేశ్వరరావు,నల్లూరి శ్రీనివాసరావు, నూతి రాంబాబు, బెజ్జా బాలరాజు,మణికంఠ రాటాలుతో పాటు అధిక సంఖ్యలో శివ భక్తులతో పాటు మహిళ భక్తులు హాజరయ్యారు. తదుపరి ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించిన సుబ్రహ్మణ్య శాస్త్రికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

## గ్రామాల్లో స్వచ్ఛమైన మంచినీరు అందించడమే లక్ష్యం

### ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు



**కైకలూరు,మేజర్‌న్యూస్ :** ప్రతి గ్రామంలో స్వచ్ఛమైన మంచినీటిని అందచేయ్యాలని లక్ష్యంతో మారు మూల ఉన్న చిన్న గ్రామాలకు కూడా స్వచ్ఛమైన మంచినీటిని అందిస్తున్నామని శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం కైకలూరు మండలం చిన రామవరంలో 10 లక్షల నిధులతో మంజూరై నిర్మాణం పూర్తి చేసుకున్న మంచినీటి పైపు లైను ప్రారంభోత్సవ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి శిలాఫలకమును ఆవిష్కరించారు. అలాగే నత్తగుల్లపాడు గ్రామంలో 21.20 లక్షల నిధులతో మంజూరై నిర్మించబోతున్న మంచినీటి పైప్ లైన్ పనులను శంకుస్థాపన చేసి కొబ్బరికాయ కొట్టి లాంచనంగా ప్రారంభించారు. గ్రామంలో చెప్పిన సమయమునకు చెప్పినట్లు సేవలు అందిస్తూ గ్రామాల అభివృద్దే తన యొక్క అభివృద్ధి గా భావించి సేవలు అందిస్తున్న జగన్ ని అందరు ఆశీర్వదించాలని తెలియజేశారు. మీ యొక్క ఓటును శాసనసభ అభ్యర్థిగా నాకు, పార్లమెంట్ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్ కి వేసి ఆశీర్వదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అదవి వెంకట కృష్ణ మోహన్, జడ్పీటీసీ కురేళ్ళ బేబీ, రాష్ట్ర ఎస్సి నాయకులు బొడ్డు నోబుల్, జిల్లా వైసీపీ కార్యదర్శి మహ్మద్ జహీర్, సర్పంచ్ దుట్టా మణి , తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం కోసమే వాలంటీర్ వ్యవస్థ





### శాసనసభ్యులు తెల్లం బాలరాజు వెల్లడి

**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్:** దేశానికి జవానుల రక్షణ ఎంత అవసరమో ప్రజలకు సంక్షేమం అందించేందుకు వాలంటీర్లు అంతే అవసరమని పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు స్పష్టం చేశారు. గురువారం జీలుగుమిల్లిలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోలవరం ఇన్చార్జి తెల్లం రాజ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో వాలంటీర్లు సైనికులా సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేశారని గుర్తు చేశారు. వాలంటీర్ వ్యవస్థ వలన ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉన్నారని వారి సేవలను కొనియాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారిని గౌరవిస్తూ పథకాలను ప్రశంసపత్రాన్నిఅందించిసాలువతో సత్కరించాలని నిర్ణయించి రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్లకు వందనం కార్యక్రమం ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. దీనిలోభాగంగావాలంటీర్లను సత్కరించారు.

అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం. తాటాకులగూడెం, జీలుగుమిల్లి, పి.రాజవరం గ్రామాలలో సిమెంట్ రోడ్లను, సుమారు 44 లక్షల రూపాయలతో నిర్మించిన రెండు గోదాములను బాలరాజు, తెల్లం రాజ్యలక్ష్మి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సందా ప్రసాద్, సొసైటీ చైర్మన్ బోధా శ్రీనివాసరెడ్డి, జడ్పిటిసి మల్లం వసంతరావు, ఎంపీపీ కొర్సా పోచమ్మ, సర్పంచ్ చిర్రి జగదాంబ, నాయకులు కొప్పుల సత్యనారాయణ, బూరుగు ప్రేమ్ కుమార్, కక్కిరాల చక్రి, కక్కిరాల రాము, చిట్టి బొమ్మ శ్రీనివాస్, తాసిల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో మంగతాయారు, ఎస్సై చంద్రశేఖర్ పలువురు నాయకులు కార్యకర్తలు అధికారులు వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక 38వ డివిజన్ మాగంటి వారి వీధి పామర్తి వెంకట దుర్గా ప్రసాద్ ఇంటి వద్ద వైఎస్ఆర్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. డివిజన్ కార్పోరేటర్‌తోట హేమమాధురి సురేష్ పాల్గొన్నారు.

మాజీ ఉపముఖ్యమంత్రి, శాసన సభ్యులు ఆళ్లనాని మాట్లాడుతూ పేద ప్రజల తరపున పెత్తందా రులపై యుద్ధం చేస్తున్న జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గోన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
శుక్రవారం
1 మార్చి 2024


## భవన నిర్మాణ కార్మికులకు ఆటో డ్రైవర్ల మద్దతు



**పెదపాడు,మేజర్‌న్యూస్ :** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు కొనసాగించాలని, దారి మళ్లించిన నిధులను వెంటనే వెల్ఫేర్ బోర్డు ఖాతాలో జమ చేయాలని జిల్లా ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు ఏలూరు నగర కార్యదర్శి మెరుగు వీర రాఘవులు డిమాండ్ చేశారు. పెదపాడు మండలం అప్పన వీడు గ్రామంలో చేపట్టిన భవన నిర్మాణ కార్మికుల రిలే-నిరాహార దీక్షలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రమాదాలు జరిగినప్పుడు వారిని ఆదుకునే వెల్ఫేర్ బోర్డులో సహాయం అందేదని,కుటుంబ అవసరాలకు స్కాలర్షిప్,పెళ్లి కానుక వంటి అనేక సంక్షేమ పథకాలు వెల్ఫేర్ బోర్డులో ఉన్నాయని తక్షణమే వెల్ఫేర్ బోర్డును కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాసు, శ్రీనివాసరావు, నాగమల్లికార్జునరావు, జగన్, రవితేజ తదితరులు మద్దతు తెలియజేశారు.

## చిన్న వెంకన్న సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి




**ద్వారకతిరుమల,మేజర్ న్యూస్:**ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి గురువారం ఉదయం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి గోపాలకృష్ణారావు ఆలయానికి సందర్శించారు.ఆలయ అధికారులు పండితులు పూర్ణ కుంభ స్వాగతం పలికాగా ప్రదక్షిణలు అనంతరం స్వామి వారిని పద్మావతి ఆండాళ్ అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండపంలో పండితులు వేద ఆశీర్వచనం పలికి స్వామివారి శేష వస్త్రాన్ని స్వామివారి జ్ఞాపికను సమర్పించారు. ఆలయ సూపరింటెండెంట్ రమణ రాజు స్వామి వారి జ్ఞాపకను ప్రసాదాలను అందించారు. ఈ క్రమంలో అధికారులు, వున్నారు.

# రూ.21 కోట్లతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రారంభం

**ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి**
**శాసన సభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు,**
**జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్**




**నూజివీడు,మేజర్‌న్యూస్ :** ప్రజా ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని, నూజివీడులో 21 కోట్ల రూపాయలతో ఆధునిక వైద్య సదుపాయాలతో ఆసుపత్రి నిర్మాణం అందుకు తార్కాణమని నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. నూజివీడు శాసన సభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు పేర్కొన్నారు. గురువారం నూజివీడులో 21.15 కోట్ల రూపాయల నాబార్డ్ నిధులతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తో కలిసి నూజివీడు శాసన సభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ఎన్నో సంస్కరణలు చేస్తున్నారన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయి లో నిలిపి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి సంకల్పంతో నూజివీడులో అధునాతన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని రూ. 21 కోట్లతో నిర్మించుకోవడం జరిగిందని తెలిపారు. 25 సంవత్సరాలు క్రితం కృష్ణాజిల్లాలో బందరు తరువాత నూజివీడులో నిర్మించుకోవడం జరిగిందని తెలిపారు. నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేకంగా మోకాళ్లకు ఆపరేషన్ చేసే ప్రక్రియను ప్రారంభించడం జరిగిందని నెలకు సుమారు 30 ఆపరేషన్లు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే ప్రసూతి కాన్పులు, ఆపరేషన్లు నెలకు 250 ఈ ఆసుపత్రి ద్వారా జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో ఎక్కడాలేని విధంగా ఈ ఆసుపత్రిలో 23మంది యువ డాక్టర్లతో రోగులకు సేవలు అందించడం జరుగుతుందని, ఉత్తమ వైద్య సేవలకు నూజివీడు ఏరియా ఆసుపత్రికి నాక్ ధృవీకరణతోపాటు మూడు సార్లు కాయాకల్ప్ అవార్డు లను పొందిందన్నారు. ఈ ఆసుపత్రిలో ఆర్థోపెడిక్స్ , ఈఎన్‌టి, డెంటల్, ఫిజియోథెరఫీ, ప్రసూతి, జనరల్ మెడిసన్, జనరల్ సర్జరీ, చంటి పిల్లల వైద్యం తదితర వైద్య సేవలు ఈ ఆసుపత్రిద్వారా రోగులు పొందుతున్నారని తెలిపారు. మరి ముఖ్యంగా ఈ ఆసుపత్రిలో 20 బెడ్స్ కిడ్నీ పేషెంట్లకు డయాలసిస్ కింద సేవలు అందించడానికి ఏర్పాట్లు ఉన్నాయని దీనికి అపోలో, లైన్స్ క్లబ్ ద్వారా డయాలసిస్ కు సంబంధించిన మిషనిరీలు సమకూర్చడం జరిగిందని తెలిపారు. పాత ఆసుపత్రిలో మూడు ఆపరేషన్ థియేటర్లు ఉండగా కొత్త ఆసుపత్రిలో 6 ఆపరేషన్ థియేటర్లు ఉన్నాయని చెప్పారు. రాబోయే రోజుల్లో నూజివీడు ఏరియా ఆసుపత్రిని 100 పడకల నుండి 200 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేట్ చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపామని తెలిపారు. మరి ముఖ్యంగా ఈ నూతన ఏరియా ఆసుపత్రిలో గుండెపోటుకు సంబంధించిన స్టేమి కూడా ఏర్పాటు చేయడం జరిగిందని రూ. 40 వేలు ఖరీదు చేసే ఇంజెక్షన్ ఉచితంగా గుండెపోటు వచ్చిన వారికి ఇవ్వడం ద్వారా వారి ప్రాణాలను కాపాడకలుగుతామని తెలిపారు. ఏలూరు జిల్లా ఏరియా ఆసుపత్రి తరువాత రెండవ ప్లేస్‌లో నూజివీడు ఆసుపత్రి ఉందని తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోనే నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు మెరుగైన సేవలు అందించడంలో మొదటి స్థానం సాధిస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

నూజివీడు అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడం ద్వారా అనేక అభివృద్ధికార్యక్రమాలు నియోజకవర్గంలో చేపట్టగలిగానని చెప్పారు. రాష్ట్రంలో 8 కేంద్రీయ విద్యాలయాలు మంజూరులో నూజివీడుకు కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో నూజివీడు ట్రిపుల్ ఐటి ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. త్వరలో నూజివీడు క్రీడా స్టేడియం ఏర్పాటుకు శంఖుస్థాపన చేస్తామన్నారు. అలాగే రూ. 25 కోట్లతో రింగ్ రోడ్డు ఏర్పాటు, రూ. 6 కోట్లతో పిజి సెంటర్ భవన నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయని త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. నూజివీడు మండలంలో 16 సచివాలాయాల పరిధిలో అభివృద్ధి పనులకు, సచివాలయ భవనాల నిర్మాణానికి గాను రూ. 16 కోట్లు ముఖ్యమంత్రి మంజూరు చేశారని తెలిపారు. అలాగే రూ. 4 కోట్లతో రోడ్లు నిర్మాణం, మరమ్మత్తులు చేపడుతున్నట్లు తెలిపారు. నూజివీడు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి తనవంతు కృషిచేశానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నూజివీడు అభివృద్ధికి తోడ్పాటును, సహాయ సహకారాలు అందించారని రాబోయే రోజుల్లో ఇదే స్ఫూర్తితో నియోజకవర్గ అభివృద్ధికి తాను పాటుపడతానని వెల్లడించారు. కార్యక్రమానికి ముందు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, శాసన సభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు లకు నూజివీడు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఏవిఆర్ మోహన్, సీనియర్ డాక్టర్ నరేంద్రసింగ్, ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది ప్రజా ప్రతినిధులు పూర్ణకుంభం, మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం శాసన సభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కలికి ఏరియా ఆసుపత్రిని ప్రారంభించారు. అదే విధంగా ఐసియు వార్డును జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ప్రారంభించగా జనరల్ వార్డులను ఆర్డిఓ వై. భవానీశంకరి ప్రారంభించారు. అలాగే వివిధ యూనిట్లను ప్రజా ప్రతినిధులచేత ప్రారంభించడం జరిగింది. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, కారుమూరి సునీల్ కుమార్, ఎపి కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రామిశెట్టి త్రివేణిదుర్గ, వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, డిసిహెచ్ఎస్ బి. పాల్ సతీష్ కుమార్, డా. నాగేశ్వరరావు, 26,27 వార్డు కౌన్సిలర్లు మల్లిశెట్టి ప్రియదర్శిని, గాజుల సీతకుమారి, జెడ్పి టిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, డాక్టర్లు, వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో న్యాక్ బృందం పర్యటన




**పెంటపాడు, మేజర్‌న్యూస్:** స్థానిక డిఆర్జి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాక్ పీర్ బృందం పర్యటన జరిగింది. ఈ సందర్భంగా భాగంగా మూడు రాష్ట్రాల నుంచి ముగ్గురు ప్రతినిధులు కళాశాలలో అన్ని విభాగాలను సందర్శించారు.విద్యార్థులు,అధ్యాపకులు తల్లిదండ్రుల తో వేరువేరుగా సమావేశం అయ్యారు. కళాశాలలోని ఆటస్థలం లైబ్రరీ రసాయనక ,భౌతిక జువాలజీ బొటని అలాగే భాషా శాస్త్ర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రేపు కూడా ఈ సందర్శన కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వరరావు తెలియజేశారు

## పల్స్ పోలియో విజయవంతం చేయాలి

**: కమిషనర్ వెంకటేశ్వరరావు**



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** ఈనెల 3వ తేదిన జరగబోవు పల్స్ పోలియోను విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కే.వెంకటేశ్వరరావు కోరారు. గురువారం పోలియోనిర్వహణపై వైద్య సిబ్బంది, బూత్ మెంటర్లు అధికారులకు ఆయన శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 5 సం. వయస్సు మధ్య గల పిల్లలంచరికి 100 శాతం పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించవలెనని అన్నారు. పట్టణములో జరగబోవు 40 బూత్‌లలో ఉదయం7.00గం.లకుపల్స్‌పోలియో కార్యక్రమము మొదలై సాయంత్రము 5.00 గలు వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డా.వియస్‌సి స్వరూప్ (నోడల్ ఆఫీసరు) యూపీహెచ్‌సి డాక్టర్స్ డా.పిసోనియా,డా.సత్యభూషణ్,హెల్త్ సూపర్ వైజర్లు,ఏయన్‌యం పురపాలక సంఘ హెల్త్ అసిస్టెంటు బి.వి.వి.యస్. పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి సిఎం సహాయనిధి వరం

**ప్రభుత్వ విప్ ముదునూరి**



**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్:**ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధ్యేయం అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.గురువారం మండలంలోని ఎల్బీచర్ల గ్రామానికి చెందిన జల్లి మణి వర్మ ఆరోగ్యపరంగా వైద్యం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ:80 వేలు విలువ గల ఎల్‌ఓసి లేఖను ఎల్.బి చర్ల గ్రామంలో బాధితుని కుటుంబ సభ్యులకు ప్రసాదరాజు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొనే వారికి అనేక రూపాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధులు నుండి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సమాజంలో అట్టడుగు వర్గాల వారు ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చు అన్నారు. వైయస్సార్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ప్రభుత్వం ఉచితంగా వైద్యం అందిస్తుంది అన్నారు. ఈ పథకం ద్వారా రూ :25 లక్షల విలువగల వైద్యాన్ని ఉచితంగా పొందవచ్చును అని ప్రసాదరాజు అన్నారు.ఈ కార్యక్రమంలోమండల వైయస్సార్ సిపి పార్టీ అధ్యక్షులు దొంగ మురళీకృష్ణ, ఆత్మ చైర్మన్ కడలి రాంబాబు, గుబ్బల కైలాస్, రేవు నారాయణమూర్తి తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధి - సంక్షేమమే లక్ష్యం : గ్రంధి శ్రీనివాస్



**భీమవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే , లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ పని చేస్తున్నారని గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం పట్నంలోని వైసిపి నుండి నియమితులైన నూతన కమిటీ గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్ ఆధ్వర్యంలో మరొకసారి తమ ప్రభుత్వం అధికారంలోకి రావడం తధ్యమని ఆయన వెల్లడించారు. నిరంతరం ముఖ్యమంత్రి ప్రజా సేవలోనే ఉన్నారని, ఆయన అండదండలతోనే భీమవరం నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ముఖ్యంగా భీమవరం నియోజకవర్గంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. 2004 నుండి 2009 వరకు, 2019 నుండి ఇప్పటివరకు తన పాలనలో ల్యాండ్ మార్క్‌గా అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మోటుపల్లి గంగాధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## పేర్ని నాని వ్యాఖ్యలు సమంజసం కాదు

**మాజీ మంత్రి కొత్తపల్లి**



**మొగల్తూరు, మేజర్ న్యూస్ :** మాజీమంత్రి మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై చేసిన వ్యాఖ్యలు సమంజసం కాదని మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. గురువారం మొగల్తూరులో విలేకరులతో మాట్లాడారు. తాడేపల్లిగూడెంలో తెలుగుదేశం జనసేన నిర్వహించిన సభకు పెద్ద ఎత్తున అభిమానులు హాజరయ్యారని, దీనిని చూసి వార్వా లేక పేర్ని నాని వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. ఒకపక్క సభ జరుగుతూ ఉంటే ఈ లోపు గానే టీవీలలో విమర్శలు ప్రారంభిం చారన్నారు. ఒక మంచి ఆశయం కోసం, పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టి రాష్ట్ర ప్రజల కోసం స్వచ్ఛందంగా పనిచేస్తూ ఉంటే, పేర్ని నానికి ఏమి పని లేక విమర్శిస్తూ ఉంటారన్నారు. తెలుగుదేశం జనసేన సంయుక్తంగా తాడేపల్లిగూడెంలో నిర్వహించిన సభకు స్వచ్ఛందంగా హాజరయ్యారన్నారు. ప్రతిపక్షాలు ఏదైనా మీటింగ్ పెట్టుకుంటే నాని మనసు అంగీకరించటం లేదని, వైద్యం చేయించుకోవాలని సలహా ఇచ్చారు.రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం జనసేన పార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయని సుబ్బారాయుడు అన్నారు.

## పవన్ వ్యాఖ్యలు అర్ధరహితం.. కూనప రెడ్డి



**నరసాపురంరూరల్, మేజర్‌న్యూస్ :** తనకు, తన పార్టీకి సూచనలు సలహాలు ఇవ్వడం ఏమిటని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని సర్పంచుల ఛాంబర్ మాజీ అధ్యక్షులు కూనపరెడ్డి రెడ్డి వీర విజయ రంగారావు అన్నారు. గురువారం మండలంలోని య ర్రం శెట్టి వారి పాలెంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెంలోబుధవారం రాత్రి జరిగిన తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి జండా మీటింగ్లో పవన్ చేసిన వ్యాఖ్యలు ఎంతోమందిని బాధించాయన్నారు. సీనియర్ నాయకులు, మేధావి చేగొండి హరి రామ జోగయ్య గతంలో ఎన్టీఆర్ ను, నాదెండ్ల భాస్కరరావు ముఖ్యమంత్రి పదవి నుంచి దించి ఆ పదవి భాస్కరరావు చేపట్టినప్పుడు తిరిగి ఎన్టీఆర్‌ను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టేందుకు జాగయ్యే కారణమన్నారు. అటువంటి నిజాయితీకలిగిన,మేధావి అయిన జాగయ్య పైపరోక్షంగా విమర్శలు చేయడం తగదన్నారు. అంతేకాకుండాఇదే సమావేశంలో నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణంరాజు తెలుగుదేశం జనసేన పార్టీల సమక్షంలోనే నేనే ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తాం అని చెప్పటం విడ్డూరంగా ఉందని రంగారావు అన్నారు. ఆ పార్టీలో చేరకుండానే ఇటువంటి వ్యాఖ్యలు చేయటం పట్ల ఓటర్లు విస్మయం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.

## సీనియర్ జర్నలిస్టు నాగ కుమార్ మృతి పట్ల సమాచార శాఖ దిగ్భ్రాంతి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :**సీనియర్ జర్నలిస్ట్ ఎల్.వి. నాగకుమార్ ఆకస్మిక మృతి పట్ల జిల్లా పౌర సంబంధాధికారి ఆర్.వి.ఎస్. రామచంద్రరావు, డివిజనల్ పౌర సంబంధాధికారి సిహెచ్.దుర్గా ప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతిని తెలిజేశారు.

ఎల్.వి. నాగకుమార్ జర్నలిజంలో తనదైన ముద్ర వేసుకున్నారని, ఆయన మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటన్నారు. ఎల్.వి.నాగకుమార్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు.

# మాతృభాషపై మమకారం పెంచుకోవాలి

**అంతర్జాతీయ తెలుగు సదస్సులో ఆదికవి నన్నయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్**



**పెనుగొండ, మేజర్‌న్యూస్:**స్థానిక ఎస్వికెపి డాక్టర్ కేఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగు విభాగము, ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం, ఆంధ్ర విశ్వవిద్యాలయం ,తెలుగు సంపద సౌజన్యంతో గత రెండు రోజులుగా జరుగుతున్న రెండో అంతర్జాతీయ తెలుగు సదస్సు లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి. సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష పై ప్రతి ఒక్కరూ మమకారం పెంచుకోవాలని తెలుగు భాషను కాపాడుకోవాలని తెలుగు భాషను అనేక దేశాల్లో పరిచయం చేయాలని కోరారు. తెలుగు భాష అనేక మండల మాండలికాల కలయిక వలన ఏర్పడిన ఏకైక అందమైన భాష ఈ భాషకు అన్ని భాషల కంటే పరిధి చాలా ఎక్కువని భాష మీద ఉన్న మమకారమే నన్ను ఈ సదస్సులో పాల్గొనడానికి దోహద పడిందని అందరూ కలిసికట్టుగా కాపాడాలని వివరించారు. ఈ సమావేశంలో అధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవివి అప్పారావు ప్రారంభ ప్రసంగంలో దేశ భాషలందు తెలుగు లెస్స ,ఇటాలియన్ అఫ్ ది ఈస్ట్ గా పిలవబడే తెలుగు భాష ఉపయోగాలు ఎన్నో ఉన్నాయని భాష మందగిస్తే సంస్కృతి కూడా సన్నగిల్లి పోతుందని ప్రస్తుతం బాలశిక్ష నుండి తెలుగు వికీపీడియా వరకు ఎంతో ప్రాచుర్యం పొందిందని వివరించారు. అలాగే తెలుగు భాష అశ్రద్ధ వల్ల అనేక సవాళ్లు ఎదుర్కొంటుందని వ్యాఖ్యానించారు.ఈ సభలో ఫ్రాన్స్ నుంచి యూట్యూబ్ అనుసందనం ద్వారా డేనియల్ నేజర్స్ తెలుగులో మాట్లాడి సదస్సులో పాల్గొన్న వారందరినీ తన తెలుగు భాష ద్వారా అలరించారు. తెలుగు ఒక అందమైన భాషని దానిని ఇతర రాష్ట్రాలలో దేశాలలో కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ప్రవేశపెట్టి కాపాడాలని ఆయన కోరారు .అనంతరం కళాశాల సెక్రెటరీ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు కళాశాల ఉపాధ్యక్షులు తాడి నాగిరెడ్డి కళాశాల కోశాధికారి ఉద్దగిరి రవికుమార్, రంకిరెడ్డి రామ్మోహన్ రావు అనేకమంది అధ్యాపకులు రిజిస్ట్రార్ని ఘనంగా సన్మానించారు.

# మహానేత ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

**ప్రారంభించిన నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బొరగం,**
**మాజీ ఎమ్మెల్యే మొడియం**




**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:**పోలవరం సీటు గెలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేద్దామని అధినేత చంద్రబాబు నాయుడుకు గిఫ్ట్ ఇచ్చేందుకు నాయకులంతా ముందుకు నడవాలని టిడిపి పోలవరం ఇంచార్జ్ బొరగం శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ పిలుపుని చ్చారు. గురువారం జీలుగుమిల్లిలోని గన్నమని బాలరాజు కాంప్లెక్స్ లో బాలరాజు జ్ఞాపకార్థం ఆయన కుమారులు ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా టిడిపి పోలవరం ఇన్చార్జి బొరగం శ్రీనివాస్ మాట్లాడుతూ సీటు ఏ పార్టీకి వచ్చినా ఏ వ్యక్తికి వచ్చిన అంత ఒక తాటిపై ఉండి గెలిపించుకుందాం అంటూ పిలుపునిచ్చారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు కాబట్టే ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ప్రస్తుతం అధినేత చంద్రబాబు నాయుడు వారి మార్గంలో పయనిస్తున్నారని కొనియాడారు. పోలవరం ఎమ్మెల్యే గెలిస్తే రాష్ట్రంలోకి అధికారం వస్తుందని నమ్మకం ఆ నమ్మకాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు నిజం చేద్దామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ మాజీ ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. అనంతరం విగ్రహాన్ని ఏర్పాటు చేసిన బాలరాజు కుమారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బాసిన రాజబాబు, రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్యాంసుందర్, కొండపల్లి రవి, మాజీ వైస్ ఎంపీపీ గూడ పాటి అరుణ్ కుమార్, మొడియం సూర్చందర్రావు, మండవ లక్ష్మణరావు, ఆళ్ల అంజయ్య, జయవరపు శ్రీరామచంద్రమూర్తి, చిర్రి వెంకటేశ్వరరావు, సాంబ, బుడపటి చిరంజీవి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏలూరులో బిజెపి తరుపున జబర్దస్త్ కళాకారుల ప్రచారం




**గారపాటి చౌదరిని ఎంపీగా ఎన్నుకుంటే అవినీతి లేని అభివృద్ధి**

**ఏలూరు, మేజర్‌న్యూస్ :** జబర్దస్త్ టీమ్, సినీ గాయకులతో కూడిన బృందం ఏలూరు పట్టణ పరిధిలోని పలు డివిజన్లలో గురువారం బిజెపి తరుపున ప్రచారం నిర్వహించారు. ఏలూరులోని బావిశెట్టివారిపేట, సుంకరవారి తోట, పొణంగి, శనివారపు పేటలో పర్యటించి మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి, గారపాటి చౌదరి తపన ఫౌండేషన్ ద్వారా గత 16 ఏళ్లగా చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను వివరించారు. జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోద్ (వినోదిని), ఇమ్మాన్యుయేల్‌లు కామెడీ షోతో అందర్నీ నవ్వించారు. సినీ గాయని గాయకులు వినూత్న, అరుణ్ కౌండిన్య లు సినీ పాటలు పడి స్థానిక ప్రజలను అలరించారు. గారపాటి చౌదరి నిస్వార్ధంగా సొంత నిధులతో పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు, నీటి ఎద్దడి ప్రాంతాల్లో ఉచిత మంచినీటి ట్యాంకర్లు, మహిళలకు కుట్టు శిక్షణ శిబిరాలు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు అని అలాంటి గారపాటి చౌదరినీ వచ్చే ఎన్నికల్లో ఏలూరు పార్లమెంటు సభ్యునిగా గెలిపించుకుంటే అవినీతి లేకుండా అభివృద్ధి చేస్తారు అని ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు.

బిజెపి పథకాలపై, గారపాటి చౌదరి సేవలపైన పలు ప్రశ్నలు అడిగి సమాధానం చెప్పిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగం శివ, గాది రాంబాబు, పల్లంట్ల జ్యోతి కుమార్, ముఖేష్, ప్రక్కి మహేష్ తదితరులు పాల్గొన్నారు.